## 30న మెగా లోక్ అదాలత్

- విజయవంతం చేయండి
- మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి

మధిర, కెరటం న్యూస్ :

ఈనెల 30న నిర్వహించ నున్న మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మధిర జూనియర్ సివిల్ జడ్జీ కార్తీక్ రెడ్డి పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. ఈమేరకు శనివారం మధిర కోర్టులో వైరా ఏసిపి రెహమాన్, సిఐ వసంత కుమార్ ఇతర పోలీసు అధికారులతో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కక్షిదారులు ఈ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి కోటేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ ఎస్సై శర్వాణి మధిర సర్కిల్ పరిధిలోని ఎస్సైలు రాజేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 17, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఎన్నికల డాటా నమోదు

# పకడ్బందీగా చేయాలి




ఎన్నికల నిర్వహణపై శిక్షణలో కలెక్టర్ వీపీ.గౌతమ్



ఖమ్మం, డిసెంబర్ 16, కెరటం న్యూస్:

**జనవరి 1, 2024** తేదీ ప్రాతిపదికన ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ ప్రధాన కాన్ఫరెన్స్ హాల్లో నియోజకవర్గ మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ హాజరై ఏఇఆర్ఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు హైదరాబాద్‌లో శిక్షణ పొంది, నియోజకవర్గ మాస్టర్ శిక్షకులకు శిక్షణ ఇస్తున్నట్లు, వీరు నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. బూత్ లెవల్ అధికారులుగా అంగన్వాడీ టీచర్లు ఉన్నచో, మొబైల్ ఫోన్ లో యాప్ వాడకం, సాంకేతికంగా వెనుకబడ్డ వారి స్థానంలో పంచాయ తీ కార్యదర్శులను బూత్ లెవల్ అధికారులుగా నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఓటర్లకు ఎన్నికల సంబంధ సమాచారం అందజేత కు వారి మొబైల్ నెంబర్లు సేకరించాలన్నారు. ఏఇ ఆర్ఓలు స్వీకరించిన దరఖాస్తుల్లో 5 శాతం, మొత్తం ఓటర్లలో 1 శాతం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. బిఎల్ఓ లకు బ్యాచుల వారిగా 50 మంది ఒక్కో బ్యాచుకు మించకుండా శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇపి రేషియో ప్రతి 1000 కి 650-700 ఉండాలని, 18-19 సంవత్సరాల ఓటర్లు, మొత్తం ఓటర్లలో 4 శాతం ఉండాలని, 20-29 సంవత్సరాల వయస్సు వారు ప్రతి వయసు వారు 20 నుండి 23 శాతం వుండాలని, జెండర్ రేషియో 50 శాతం ఉండాలని, వీటన్నిటిని జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులు డౌన్లోడ్ చేసి, ప్రింట్ తీసి, బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. మిగతా **2**లో..

## అలరించిన ఎల్లో డే..



2 లో..



2 లో..

## ప్రొఫెసర్ కోదండరాంకు సన్మానం

# ఎన్నికల డాటా నమోదు పకడ్బందీగా చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

యాప్ ను 100 శాతం ఉపయోగించాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేష న్‌కు ముందు 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిర్వహణకు సిబ్బంది డాటా నమోదు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సిబ్బంది చేపడుతున్న డాటా నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 589 గ్రామ పంచాయతీలకు గాను 5398 వార్డులు ఉన్నట్లు, ఇందుకనుగుణంగా వార్డుకు ఒక పోలింగ్ కేంద్రం, పెద్ద వార్డులు ఉన్న చోట్ల రెండు పోలింగ్ కేంద్రాల ఆవశ్యకత వుండనున్నట్లు ఆయన అన్నారు. ఓటర్ల సంఖ్య నిర్ధారణ అయ్యాక, పోలింగ్ కేంద్రాల సంఖ్య తెలుస్తుందన్నారు. సుమారు 10 వేల మంది ఎన్నికల సిబ్బంది అవసరం ఉంటుందని, అందరి డాటా నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డాటా నమోదులో స్కెల్, హెూదా, హెూమ్ టౌన్, రెసిడెన్స్ టౌన్, అన్ని వివరాలు జాగ్రత్తగా చూడాలని, మండల విద్యాధికారుల నుండి సంతకంతో నివేదిక తీసుకోవాలని ఆయన అన్నారు. డాటా నమోదు పర్యవేక్షణకు అధికారులను నియమించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు వున్నారు.

# ప్రొఫెసర్ కోదండరాంకు ఘన సన్మానం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి శక్తివంతం లేకుండా ఒక ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజాసంఘాల నాయకులు వీఆర్వోల అసోసియేషన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసం అయితే కుటుంబ పాలన అంతమందించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నాము అదే వెలుగులో కాంగ్రెస్ పాలన కూడా ఉండాలని అలా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నడిచినట్లయితే టిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే ఎవరికైనా పడుతుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాసరావు, ధర్మాజీన్, గోపగాని శంకర్రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్, వి. బాబు జిల్లా నాయకులు జంగిపల్లి రవి, ఎస్కే సర్దార్, లోడికి సత్యనారాయణ, ఆంజనేయులు, ఎల్.నరసింహారావు, ఎం. వినోద్, రాగం పాపారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఎల్లో డే..





చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురంలోని సెయింట్ థెరీసా హైస్కూల్లో శనివారం జరిగిన ఎల్లో డే కార్యక్రమం ఆకట్టుకుంది. హైస్కూల్ కు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది.. పసుపు రంగు దుస్తులు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు, చిన్నారులు డ్యాన్సులు చేసి ఆకట్టుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ పసుపు రంగు దుస్తులు ధరించడంతో పాఠశాల పసుపు రంగు అద్దినట్టుగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా హై స్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్.. ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు వివిధ రంగుల పై పూర్తి అవగాహన కలిగేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, హై స్కూల్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులను పసుపు రంగు దుస్తుల లో అందంగా ముస్తాబు చేసి, అలంకరిం చి పంపిన తల్లిదండ్రులకు ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించి తన ప్రత్యేకతను నిలుపుకో వడంలో సెయింట్ థెరిస్సా హై స్కూల్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు.



# సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించిన కతోలిక బిషప్ శ్రీశ్రీశ్రీ ఉడుముల బాల





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం కతోలిక చర్చి నందు (లేటీ) సామాన్య, గృహస్తు కమిషన్ల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా కరుణ గిరిలో నిర్వహించినారు. ఈ వేడుకలకు బిషప్ ఉడుముల బాల హాజరయ్యి క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచినారు . ఈ సందర్భంగా యేసుప్రభు సర్వమానవాళికి శాంతిని ప్రసాదించడానికి వచ్చారని ప్రజలందరూ శాంతి సమాధానాలతో జీవించాలని కోరినారు. ఐక్యమత్యం పెంపొందించుకోవాలి అని సోదర భావాన్ని, ప్రేమను కనికరాన్ని పెంపొందించుకొని ఒకరికొకరు సహజీవనం చేయాలని, సమాజంలో అభివృద్ధిని సాధించాలని బోదించినారు. ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యదర్శి ఫాదర్ ఏ. సునీల్, పాదర్లు, లేటీ, గృహస్తు కమిషన్ వారు సంఘస్తులు మరియు సంఘ పెద్దలు ఉపదేశులు సిస్టర్లు తదితరులు హాజరైనారు. కమిటీ ఆధ్వర్యంలో బిషప్ ను ఘనంగా సన్మానం చేసినారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమాల నివేదికను. క్రీస్తు ప్రభువు సందేశాన్ని ముత్తమాల.ప్రసాద్, తెలియ చేసినారు. క్రిస్మస్ సందేశాలను కొమ్ము ప్రసాద్, పిల్లి సుందరి బోధించినారు. బైబిల్ పటణాలను చదివి వినిపించినారు. మరియు వివిధ చర్చ్ ల నుండి హాజరైన ప్రతినిధులు సంఘ పెద్దలు, సంగస్తులు బిషప్ ను సన్మానం చేసినారు. కరుణగిరి, నాయుడుపేట , గుట్టల బజార్, జాన్ మజ్జుకోని చర్చ్ వారు క్రిస్మస్ పాటలను పాడి వినిపించారు. అతిథులుగా ఫాదర్ లు వరప్రసాద రాజు, సుధాకర్, ఫాదర్ మాదాను రాజు, గోవా శౌరయ్య , జి .సురేష్ , డేవిడ్ ఇమ్మానియేల్ , కరుణగిరి చర్చి సిస్టర్లు పాల్గొన్నారు, మరియు వివిధ చర్చుల నుండి సంఘ పెద్దలు, కోరు కమిటీ సభ్యులు, బాలస్వామి, జనార్ధన్ చిరంజీవి, బాబురావు, జ్యోతి, సుదర్శనం, వీరబాబు పాల్గొన్నారు . నాగరాజు, బాలస్వామి, శాస్త్రి, బట్టు జోసెఫ్, రామకృష్ణ, ప్రభుదాస్, తదితరులు ఉన్నారు.



## పేద విద్యార్థినికి సీతారత్నం ట్రస్టు చేయూత

ఖమ్మం, కెరటం న్యూస్

నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు చేయూతనందించింది. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని వేదగిరి జూహిత మురారి ఆర్థిక ఇబ్బందులతో కళాశాల ఫీజు చెల్లింపు భారంగా మారింది. జూహిత మురారి కుటుంబ సభ్యులు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించి చేయూతనివ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య శనివారం జూహిత కళాశాల ఫీజు రూ. 12 వేల చెక్కును కళాశాలలో అందజేశారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. నిరుపేద విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.



## కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి 27వ వర్ధంతి

మధిర, కెరటం న్యూస్:

మధిర మండలం నక్కలగరుబు(బుచ్చిరెడ్డిపాలెం)లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ నాయకులు కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి 27 వ వర్ధంతి నిర్వహించారు.గ్రామంలోని వెంకటపతి విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు ప్రముఖ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరావు,సీపీఐ నాయకులు గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,చెరుకూరి వెంకటేశ్వరావు,సంపసాల రామకృష్ణ, యరదేశి మల్లిఖార్జున్,దేవిశెట్టి మల్లయ్య,శివకృష్ణ పాల్గొన్నారు.



## శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య-అక్షితల కలశ శోభాయాత్ర

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య అక్షితల కలశ శోభాయాత్ర కాల్వొడ్డు శ్రీ ఆంజనేయ దేవాలయం నుండి ప్రారంభమై పొట్టి శ్రీరాములు రోడ్, గాంధీచౌక్ కమాన్ బజార్, జీవి మాల్ రోడ్, పాత మున్సిపాలిటీ ఆఫీసు మీదుగా వైరారోడ్, జెడ్పీసెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, శ్రీశ్రీ జలాంజనేయస్వామి దేవాలయం వైరా రోడ్ (గొరిల్లాపార్క్) వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బోనాల రామకృష్ణ, నేరేండ్ల శ్రీనివాస్, పోలా శ్రీనివాస్, బొడ్డు కృష్ణ, పి.బాలాజీ, పి.రవి, బి.కిశోర్ మరియు టీటీడీ భక్త బృందం, ఇస్కాన్ భక్త బృందం, వికాస్ తరంగిణి భక్త బృందం, సాయి భజన బృందం, నగర భక్త బృందాలు, అన్ని గ్రామాల నుండి వచ్చిన భక్త బృందాలు, గోశాల, రాజస్థాన్, గుజరాత్, సంఘాలు, రామ, కృష్ణ భక్తులు, హిందూ ధార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారు.



## వృద్ధులకు, వికలాంగులకు చీరలు పంపిణీ

బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి

మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వృద్ధులకు వికలాంగులకు ఉచిత చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రదర్ కుక్కల కోటేశ్వరరావు మాట్లాడుతూ. ఎక్కడ ఉన్నా తన ఊరుని కన్నతల్లిని మరచిపోకూడదని మానవసేవే మాధవసేవ నిరుపేదలకు వృద్ధులకు వితంతువులకు తమ వంతు ప్రతి సంవత్సరం ఎప్పటికప్పుడు సేవ చేయటం దేవుని సేవ చేయటం దేవుని వాక్యం లో కూడా ఇట్టి సేవ చేయాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. అనంతరం వృద్ధులతో కలిసి భోజనం చేశారు. వృద్ధులు మాట్లాడుతూ తను కన్న కొడుకు లాగా అందరికీ ఎప్పుడు ప్రతి సంవత్సరం ఎంతో ప్రేమతో తన వంతు ఎంతో కొంత సాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యువరాజు, క్రీస్తు సంఘం సభ్యులు వృద్ధులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలి

మధిర, కెరటం న్యూస్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు నందు శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రధానోపాధ్యాయులు భీమరాజు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల ఫలితాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు, విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను వాటి ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు చదువుల్లో రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో పేరెంట్ తోట రామకృష్ణారావు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీ కనకారావు , గ్రామ పెద్దలు సరసం కిషోర్, ఏడుకొండల రామారావు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

